జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం 10 మార్చి 2025 | మార్చి | 2025 | పేజీలు : 7



# ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఈ నెల 12నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలతో హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆదివారం సమావేశమైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్ చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి....ఈ భేటీలో అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు కావాల్సిన అభివృద్ధి, సంక్షేమ అంశాలపై చర్చించారు.

# రైతు ఉద్యమాలకు సంసిద్ధం కావాలి కొండపర్తి గోవిందరావు

-రుణమాఫీ నూరు శాతం అమలు చేయాలి. మిడకంటి వెంకట్ రెడ్డి
-వ్యవసాయ రంగాని దెబ్బతీస్తున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. భూక్యా నరసింహ
-ఘనంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల మహాసభ



**కూసుమంచి మార్చి 09 ప్రజా జ్యోతి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం దెబ్బతిని సంక్షోభంలో ఉందని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి గోవిందరావు ఆరోపించారు. మండల పరిధిలోని, గైగోళ్లపల్లి గ్రామంలో జరిగిన మండల రైతు సంఘం 3 వ మహాసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత రైతు సంఘం జెండాను సీపీఐ సీనియర్ నాయకులు ధరావత్ మల్సూర్ నాయక్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు అనుకూలంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి దొడ్డి దారిన అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. అనంతరం సంఘం జిల్లా నాయకులు మీడకంటి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం దెబ్బతింటే అన్ని రంగాలు మీద నష్టాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాలు గమనించి స్వామినాధన్ సిఫార్సులు తక్షణమే అమలు చేసి రైతాంగ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. సీపీఐ మండల మండల కార్యదర్శి భూక్యా నరసింహ మాట్లాడుతూ వ్యవసాయ రంగం బలంగా ఉంటేనే అన్ని రంగాలు బాగా ఉంటాయని తెలిపారు. పంటలు మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేస్తే తప్ప వ్యవసాయంలో రైతు నిలబడగలుగుతాడని పేర్కొన్నారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా శక్తివంతమైన ఉద్యమించాలని, పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రుణమాఫీ, రైతు భరోసా ఇస్తామని రైతులకు ఇచ్చిన హామీని సంపూర్ణంగా అమలు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వివరాలు 4 లో

# పరువళ్ళు తొక్కుతూ వేంసూర్ కు చేరుకున్న గోదావరి జలాలు

**సత్తుపల్లి మార్చి9 ప్రజా జ్యోతి.**



వేంసూరు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా పరవళ్ళు తొక్కుతూ వేంసూరు మండలానికి ఆదివారం చేరాయి.తమ ప్రాంతానికి చేరుకున్న గోదావరి జలాలను చూసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిజిల్లా మంత్రులు పోగులేటి శ్రీనివాస్ రెడ్డి బట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి శాసనసభ్యురాల డాక్టర్ మట్ట రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా మాట్లాడుతూ గోదావరి జలాలు మన ప్రాంతానికి రావడం అంటే కలలో కూడా నెరవేరని కలగా మిగిలిపోయిందని,

వివరాలు 4 లో

# జయహొ “ఛాంపియన్స్

-భారత్ జట్టుకు మంత్రి పొంగులేటి అభినందనలు







**కూసుమంచి మార్చి 9 ప్రజా జ్యోతి**

ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన భారత్ జట్టుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. గ్రూప్ స్టేజ్ నుంచి ఫైనల్ వరకు ఒక ఓటమి ఎరుగకుండా విజేతగా నిలవడం గర్వించదగిన విషయం అన్నారు. బౌలింగ్ , బ్యాటింగ్ , ఫీల్డింగ్ మూడు విభాగాల్లోనూ సమిష్టిగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జట్టులోని ఆటగాళ్ళందరినీ పేరు పేరునా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు.

# వివాహ నిశ్చయతాంబూల శుభకార్యానికి హాజరైన బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు

నేలకొండపల్లి మార్చి 9 ప్రజాజ్యోతి

నేలకొండపల్లి మండలం రాయిగుడెం గ్రామంలో సుంకర సత్యం. కనకమ్మ దంపతుల కుమారుడు వివాహ నిశ్చయ తాంబూల శుభకార్యానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణులి గారు హాజరై నూతన వధూవరులను గోపి. త్రివేణి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోయిన నరసింహారావు, జిడుగు, గోపి  నాగబాబు, బోయిన చందరావు లింగ వేణు ,మేకల సాయి, బోయిన లక్ష్మణరావు మేకల కిట్టు  తదితరులు పాల్గొన్నారు.



# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు



## -నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

కూసుమంచి మార్చి 9 ప్రజా జ్యోతి

సఖి జాతీయ మహిళా మండలిఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.  మహిళలే మహారాణులు. స్త్రీ లేనిదే సృష్టి లేదు. స్త్రీ లేనిదే పుట్టుక లేదు. స్త్రీ లేనిదే ప్రపంచం లేదు. స్త్రీ లేనిదే మానవ మనవడ లేదు. స్త్రీలు ఆర్థికంగా ముందుకు పోవాలని. రాజకీయ, ఆర్థిక సామాజిక ,వ్యాపార, క్రీడా రంగాలలో రాణించాలని నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఆకాంక్షించారు .స్త్రీలు ఆర్థికంగా ముందుకు పోగలిగినప్పుడే సమాజం దేశం ముందుకు పోతుందని, స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు పోవాలంటే ప్రభుత్వాలు సహకరించాలని నరాల సత్యనారాయణ కోరారు. మహిళలకు ఇప్పటికీ ఆర్థిక స్వాతంత్రం లేదని, మహిళలకు ఇప్పటికీ సమాజంలో స్వేచ్ఛగా తిరిగే హక్కు లేదని, స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మహిళలకు స్వేచ్ఛ లేదని  నరాల సత్యనారాయణ తెలియజేశారు.  భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మహిళలపై మానభంగాలు, అత్యాచారాలు, యాసిడ్ దాడులు, సామూహిక అత్యాచారాలు, మహిళలను నిర్దాక్షిణ్యంగా చంపేయడం ఇటువంటివి తొలగిపోవాలని ప్రతి మహిళలో అమ్మను చూడాలని, అక్కను చూడాలని, చెల్లిని చూడాలని అప్పుడే మన మహిళలు సమాజంలో ముందుకు పోగలుగుతారని సఖీజాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఆకాంక్షించారు.

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుని మర్యాదపూర్వకంగా కలిసిన

## -విద్యుత్ శాఖ జిల్లా అధికారి ఇనుగుర్తి శ్రీనివాసచారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

విద్యుత్ శాఖ జిల్లా అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన , ఇనుగుర్తి శ్రీనివాసాచారి, మర్యాదపూర్వకముగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు విద్యుత్, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క నిలి హైదరాబాదులో నివాసంలో కలసి జిల్లాలోని విద్యుత్ సరఫరా పరిస్థితిని వివిధ పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా,  మంత్రి జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఇప్పటికే గుర్తించిన సోలార్ విలేజెస్‌లి సర్వే పూర్తి చేసి వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే మంజూరి అయినటువంటి కొత్త 33/11 కె.వి. సబ్ స్టేషన్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని,రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రణాళిక చేసిన 33/11 కేవీ



సబ్ స్టేషన్ల మంజూరి తీసుకోవాలని ఆదేశించారు. ఎం. శ్రీనివాసరావు, డివిజనల్ ఇంజనీర్, ఎలక్ట్రికల్, వైరా  కూడా వెంట ఉన్నారు.

# ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సమావేశం

## –జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశానుసారం ఎల్.ఆర్.ఎస్. ను అనుసరించి రిజిస్ట్రేషన్ లకు సంబంధించిన విధివిధానాలపై అవగాహనకు నేడు (సోమవారం) స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సమావేశం సోమవారం ఉదయం 9.00 గంటల నుండి చేపడుతున్నట్లు, ఇట్టి సమావేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్ల యజమానులు, ప్లాట్ల యజమానులు, దస్తావేజు లేఖరులు హాజరుకావాలని జిల్లా రిజిస్ట్రార్ అన్నారు.
ఈ సమావేశంలో  రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన అధికారులు పాల్గొని ఎల్.ఆర్.ఎస్. పై పూర్తి అవగాహన కల్పిస్తారని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సోలార్ విద్యుత్ సర్వే

## –బోనకల్ మండల విద్యుత్ శాఖ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

బోనకల్ మండలంలోని అన్ని గ్రామాలలోని గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులందరికీ సోలార్ విద్యుత్ అందించే క్రమంలో భాగంగా  విద్యుత్ శాఖ బృందం ప్రతి గ్రామంలోనూ లబ్ధిదారుల ఎంపికపై సర్వే నిర్వహిస్తున్నది. ఈ లబ్ధిదారుల సర్వే ఎంపిక కార్యక్రమం బుధవారం వరకు కొనసాగనున్నది. కావున మీ గ్రామంలోనే సర్వే నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించి, మీ వివరాలతో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని బోనకల్ మండల విద్యుత్ శాఖ ఏఈ మనోహర్  తెలిపారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

## - ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం  ఖమ్మం నగర, బల్లెపల్లి ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ఎదురుగా, అరుణాచల్ నగర్ లో  కూసుమంచి మండలం, లాల్ సింగ్ తండ కు చెందిన ధరావత్.లాల్ సింగ్, సంధ్య ల నూతన గృహ ప్రవేశ  కార్యక్రమం లో  పాల్గొని నూతన గృహ ప్రవేశ శు భాకాంక్షలు తెలిపిన  ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

## సీతంపేట గుడికి 'గంట' ను అందచేసిన


# సాయి గణేష్ నగర్ వాసవి క్లబ్



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

ఆదివారం సాయి గణేష్ నగర్ అధ్యక్షులు విశ్వనాథం ఆధ్వర్యంలో సీతంపేట గ్రామంలోని, గజగిరి లక్ష్మీనరసింహ స్వామి పానకాల స్వామి దేవాలయం లో, పదివేల రూపాయల విలువైన గుడిగంట ను స్వామివారి ఏర్పాటు చేయడమైనది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా 30 మంది మహిళలకు శాలువాలతో సన్మానించి నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాసవి శివాలయం క్లబ్ ఆధ్వర్యంలో అయిదుగురు మహిళ లకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు సుగ్గాలా శ్రీహరి, కార్యదర్శి కొదుమూరి భద్రయ్య, కోశాధికారి వల్లాల యుగంధర్ లు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంనకు అతిథులుగా అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ కడవెండి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ డైరెక్టర్ గుమ్మడవల్లి శ్రీనివాస్, క్యాబినెట్ సెక్రటరీ గోళ్ల రాధాకృష్ణమూర్తి, వైస్ గవర్నర్ మాశెట్టి వరప్రసాద్, డిస్టిక్ ఆఫీసర్ బచ్చు మురళీకృష్ణ, రీజియన్ చైర్మన్ కొత్తూరు రమేష్, పాస్ట్ జోన్ చైర్మన్ తేలుకుంట్ల ఓంకార్, క్లబ్ సెక్రటరీ దోకుపర్తి నాగేశ్వర రావు, తేలుకుంట్ల పురుషోత్తం, గ్రామ సర్పంచ్, దేవాలయ ధర్మకర్త, నాగులవంచ గ్రామ ప్రజలు, సీతంపేట గ్రామ ప్రజలు, మహిళా మణులు, క్లబ్ కోశాధికారి తేలుకుంట శ్రీనివాస్, గన్నవరపు శ్రీనివాస్, బుర్లె పుల్లారావు, ఉటూరి నరసింహారావు, సుగ్గల శ్రీహరి, తేలుకుంట్ల విజయకుమార్, కిషోర్, నకిరికంటి శంకర్రావు, కుమ్మరిగొంటి శ్రీనివాస్ రావు, రంగా వీరభద్రరావు, అరవిందు, ఇంకా వాసవి క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు




తల్లాడ, మార్చి 9 (ప్రజా జ్యోతి న్యూస్ ):

తల్లాడ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన మేడి కృష్ణ కుమారుడు బలరాంకు కృష్ణాజిల్లా తిరువూరు మండలం వామకుంట్ల గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీతో నిశ్చితార్థ వేడుక ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై కాబోయే వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, వడ్డే రామారావు, వైరా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు వీ.ప్రకాష్, సీ.విఠల్, రౌతు కనకయ్య, మరికల్ పోత సుధీర్ కుమార్, ఆకుల రజిత్ కుమార్, గార్లపాటి వెంకటేశ్వర్లు, ఎర్రా నాగేంద్రబాబు తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు కార్తీక్ రాజ్ -సంధ్యలను ఆశీర్వదించారు. ప్రముఖ న్యాయవాది లవంగాల అనిల్ కుమార్-రజిత దంపతుల పెద్ద కుమారుడు కార్తీక్ రాజ్ పెళ్లి అయ్యగారి నర్సింహారెడ్డి-మంగా దంపతుల కూతురు సంధ్యతో ఆదివారం హైదరాబాద్ కొంపెల్లిలోని సిద్ధ్ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు ప్రకాష్, విఠల్, కనకయ్య, సుధీర్, రజిత్, చక్రపాణి, వెంకటేశ్వర్లు, దుర్గం రవీందర్, నాగేంద్రబాబు, రమేష్,మహంతి వెంకటేశ్వర్లు, తేళ్ల మురళీధర్ తదితరులతో కలిసి హాజరై పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి నూతన వధూవరులు కార్తీక్ రాజ్-సంధ్యలకు ఆశీస్సులు అందజేశారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ముకుంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకూరి రాజీ







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పేదలకు సాయం చేసే సహకారంలో ముందుంటున్న ముకుంద చారిటబుల్ ట్రస్ట్.ఖమ్మం నగరంలో నూతనంగా వివాహం చేసుకున్న దంపతులకు పెళ్లి నిమిత్తం ముకుందా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ చెరుకూరి రాజీ చీర సారె సాంప్రదాయంతో నూతన వస్త్రాలను అందించి అక్షింతలు వేసి అలాగే కొంత ఆర్థిక సహాయం చేసి జీవితాంతం పిల్ల పాపలతో ఆనందంగా నిండు నూరేళ్లు గడపాలని ఆశీర్వదించారు. అంతేకాకుండా వెంకటగిరి రోడ్డు వర్క్ షాప్ లో పని చేస్తున్న భర్త లేని పేదరాలని దగ్గరకు తీసుకొని 25 కేజీల రైస్, నిత్యవసర సరుకులు, కూరగాయలు,కొత్త బట్టలు, కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇలాంటి కార్యక్రమం చేయడం వల్ల నాకు ఎంతో సంతోషం కలుగుతుందిని వ్యక్తపరిచారు. నిరుపేదలకు,అభాగ్యులకు పేద ప్రజలకు ముకుందా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ ఉంటానని ఆమె అన్నారు.

# జీళ్ళచెరువులో చిన్నారిని ఆశీర్వదించిన తుంబురు. దయాకర్ రెడ్డి

కూసుమంచి మార్చి 9 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన అంబాల నరేష్-అనుషా దంపతుల కూమార్తే మోక్షిత అన్నప్రసాసన్న వేడుకకు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. ముందుగా జీళ్ళచెరువు గ్రామానికి వచ్చిన అతిథిలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. నవ దంపతులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, మొక్క ఉపేందర్, కొండా శ్రీనివాస్ రావు, రాజేష్, కొండా మహిపాల్, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, బెజవాడ శ్రీకాంత్, ఐతగాని వెంకన్న, ఐతగాని కిషోర్, అంబాల వీరభద్రం, అంబాల రామనాధం, గోపాలకృష్ణ, గోపి రవి తదితరులు పాల్గొన్నారు.





# రైతు ఉద్యమాలకు సంసిద్ధం కావాలి కొండపర్తి గోవిందరావు




-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్ట్ ప్రాధాన్యత కల్పించి పంటలకు సాగునీరు అందించే విధంగా పాలకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

**నూతన కమిటీ ఎన్నిక**

కూసుమంచి మండలం రైతు సంఘం అధ్యక్షులుగా భూక్యా ప్రసాద్, కార్యదర్శిగా జిల్లా సైదులు తో పాటు 12 మంది కార్యవర్గ సభ్యులను మహాసభలో ఎన్నుకన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, పిచ్చయ్య, పాండు రంగాచారి, భూక్య శ్రీకాంత్, ప్రసాద్, భూక్యా మాల్సుర్, ప్రశాంత్, వీరన్న, రాములు, మాల్సూర్ ధరవాత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరువళ్ళు తొక్కుతూ వేంసూర్ కు చేరుకున్న గోదావరి జలాలు



-మొదటిపేజీ తరువాయి

కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఈ కల సాకారం అయిందని, కరువు మండలం గా ప్రకటించిన ఈ మండలంలో గోదావరి జలాలు మన వాళ్ళు తొక్కుతూ గ్రామాన్ని తాగుతుంటే ఎంత ఆనందంగా ఉందని, రైతులు ఈ జలాలను సద్వినియోగం చేసుకొని ఇంకా అభివృద్ధి చెందాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రతి ఒక్కరు లబ్ధి పొందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## తల్లాడలో శ్రీసప్తగిరి హైవే సిటీ కార్యాలయం ప్రారంభం

– తల్లాడకే తలమానికంగా వెంచర్ అభివృద్ధి చెందాలి..








– తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు..

**తల్లాడ, మార్చి 9 (ప్రజా జ్యోతి న్యూస్):**

ఖమ్మంజిల్లా తల్లాడ పట్టణానికి ఆనుకొని కొత్తగూడెం రోడ్ లో వెళ్లే ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ సప్తగిరి హైవే సిటీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. సప్తగిరి వెంచర్ హైవే సిటీ డైరెక్టర్ ఇప్ప శ్రీనివాస్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు ( కె.వి) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సప్తగిరి వెంచర్ తల్లాడకే తలమానికంగా ఉందన్నారు. వ్యాపారపరంగా తల్లాడ పట్టణానికి జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నప్పటికీ అభివృద్ధిలో తగినంత గుర్తింపు రాలేదని, ఈ వెంచర్ ద్వారా తల్లాడకు మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. మండల కేంద్రంగా ఉన్న తల్లాడ రానున్న రోజుల్లో మున్సిపాలిటీ కూడా అయ్యే అవకాశం ఉందన్నారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సరసమైన ధరలకు అందించి వెంచర్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం హాజరైన వారి వివరాల ద్వారా లక్కీ డ్రా తీయించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించి జ్ఞాపకాలను అందించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ లు ఇప్ప శ్రీనివాస్,బానోతు జయరాం, గట్టగోని రామకృష్ణ, తెరల గంగాధర్, మూల భరత్, సాయి,వెంకటేష్, స్థానిక నాయకులు దుగ్గిదేవర వెంకటలాల్, ధూపాటి భద్రరాజు, పొన్నం కృష్ణయ్య, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, కొల్లూరి వెంకట్, బోనాసి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.